ChimataMusic.com
Patha Patala Parnasala

# నా తోడువై.. నా నీడవై

చిత్రం: తోడు నీడ (1983)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

నా తోడువై.. నా నీడవై..

నా లాలన.. నా పాలన.. నా జీవన జీవం నీవై

నా స్వర్గం నీతోనే.. నా సర్వం నీలోనే.. చూస్తున్నా నేనే నీవై

నా తోడువై.. నా నీడవై..

నా లాలన.. నా పాలన.. నా జీవన జీవం నీవై

నా స్వర్గం నీతోనే.. నా సర్వం నీలోనే.. చూస్తున్నా నేనే నీవై

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

నీ రూపం కలకాలం నా ఎదలో కదలాడే.. అపురూప అనురాగ దీపం

నీ నవ్వుల సిరిమువ్వల చిరునాదం ప్రతి ఉదయం.. వినిపించు భూపాల రాగం

మన లోకం అందాల లోకం

మన గీతం ఆనంద గీతం

మన బ్రతుకు తుదిలేని సెలయేటి గానం

ఆఆ..ఆఆ..ఆఆఆ..ఆఆఆ..ఆఆ..ఆ

నా తోడువై..

నా నీడవై

నా లాలన.. నా పాలన.. నా జీవన జీవం నీవై

నా స్వర్గం నీతోనే.. నా సర్వం నీలోనే.. చూస్తున్నా నేనే నీవై

చరణం 2:

నీ చెంపల ఎరుపెక్కే నును కెంపుల సొంపులలో.. పూచింది మందార కుసుమం

నీ మమతలు విరజల్లే విరితేనెల మధురిమలో.. విరిసింది నవపారిజాతం

ఈ రాగం అతిలోక బంధం

నీ స్నేహం ఎనలేని దాహం

అనుదినమొక అనుభవము.. రసమయ సంసారం

ఆఆ..ఆఆ..ఆఆఆ..ఆఆఆ..ఆఆ..ఆ

నా తోడువై..

నా నీడవై

నా లాలన.. నా పాలన.. నా జీవన జీవం నీవై

నా స్వర్గం నీతోనే.. నా సర్వం నీలోనే.. చూస్తున్నా నేనే నీవై

ChimataMusic.com
Patha Patala Parnasala